క్లుప్తంగా

ఉద్యమకారులను గుర్తించండి

భద్రాచలంటౌన్: తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మలిదశ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సామా అంజిరెడ్డి అన్నారు. సూర్యపేటలో నవంబర్ 24న ప్రారంభమైన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల పాదయాత్ర మంగళవారం భద్రాచలం చేరుకుంది. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన మలిదశ ఉద్యమకారులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ముందుగా అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లలర్పించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రహమాన్, వెంకన్న, గంగయ్య, శ్రీనివాసరెడ్డి, బాణాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణా బాధ్యతలు ఉపాధ్యాయులవే..

అన్నపురెడ్డిపల్లి(చంద్రుగొండ): విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జోనల్ అధికారి కె.స్వరూపారాణి అన్నారు. మండలకేంద్రం అన్నపురెడ్డిపల్లిలోని గురుకుల పాఠశాలను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా తొలుత విద్యార్థులకు అందించే మెనూ పరిశీలించారు. విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టడంతోపాటు విద్యాభ్యాసంలో మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ఆమె విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే విద్యార్థులను ఇంటికి పంపించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జగదీశ్వరప్రసాద్, ఎంపీడీఓ మహాలక్ష్మి, కళాశాల ప్రిన్స్‌పాల్ రాధ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

మణుగూరురూరల్: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాల పెంపు, హైపవర్ కమిటీ వేతనాలపై సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఈ నెల 4న పెద్దపల్లిలో జరిగే విజయోత్సవ సభలో స్పష్టమైన ప్రకటన చేయాలని ఇఫ్టూ ఏరియా నాయకులు మంగీలాల్ డిమాండ్ చేశారు. మంగళవారం మణుగూరు ఏరియాలోని వివిధ అడ్డాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలిచాలనీ వేతనాలతో కాంట్రాక్ట్ కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారన్నారు. సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికులు శివరామకృష్ణ, గోపి, సమ్మయ్య, రాజు, రవి, సూర్య, ఉపేందర్, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి

గుండాల: మండలంలో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం తమ వంతు కృషి చేస్తామని టీఎస్ యూటీఎఫ్ ఆళ్లపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, సురేష్‌లు అన్నారు. మంగళవారం ఆళ్లపల్లి మండల కేంద్రంలో యూటీఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలతో పాటు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్, కృష్ణ, వసంత, చంద్రరావు, నస్రీన్, వీరన్న, బాబు, రాము, సుజాత, వేణుగోపాల్, నాగు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం..

మణుగూరురూరల్: ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా మండల కేంద్రంలోని మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి సమక్షంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ మున్సిపల్ సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేసి నివారణ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వైద్యసిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూటమికే భవిష్యత్

బూర్గంపాడు: తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ కూటమికి మంచి భవిష్యత్ ఉందని ఆ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ కొండపల్లి రామచంద్రరావు అన్నారు. సారపాకలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు తాళ్లూరి జగదీశ్వరరావు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు,వట్టం నారాయణ, గల్లా నాగభూషయ్య, తిరుపతిరావు, కర్రి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత

భద్రాచలంటౌన్: భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ బాధితులకు వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చేయుతను అందజేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురు వ్యాధి బాధితులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు వేగేశ్న శ్రీనివాసరాజు, పీవీ సత్యనారాయణ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల దినోత్సవం

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు క్రీడా పోటీలు, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులను అందించారు. వక్తలు మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని దివ్యాంగులు అన్నిరంగాలలో ఉన్నతంగా రాణించాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్


బూర్గంపాడు: భవిత కేంద్రంలో ఆటల పోటీల్లో విద్యార్థులు..


మణుగూరుటౌన్: లంచ్‌బాక్స్‌లు అందజేస్తున్న తహసీల్దార్ రాఘవరెడ్డి, వాసవీక్లబ్ ప్రతినిధులు


దమ్మపేట: బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ లక్ష్మి, ఎంపీడీఓ రవీంద్ర రెడ్డి


దుమ్ముగూడెం: దివ్యాంగ విద్యార్థులతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు


గుండాల: సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు


పినపాక: పోటీలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ నాగయ్య


అశ్వారావుపేటరూరల్: ర్యాలీని ప్రారంభిస్తున్న హెచ్‌ఎం హరిత

మండలంలో ఎమ్మెల్యే పర్యటన


కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

చండ్రుగొండ: ఎమ్మెల్యేగా గెలుపుకు సహకరించిన నియోజకవర్గ ప్రజల సహకారం మరువలేనిది, వారికి జీవితకాలం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. కల్యాణలక్ష్మి, షాదిముబారక్, సీఆర్ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వార రూ.3.60 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ, గ్రావెల్ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.35,32, 900 లక్షల కల్యాణలక్ష్మి, షాదిముబారక్, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ.. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను ప్రాధాన్యత ఇస్తానన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ బి.అలవశోక్, నాయకులు భోజ్యానాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఉప్పతల ఏడుకొండలు, తుమ్మలపల్లి సురేష్, ఫజలక్ష్, ఎస్సీ సైదా, సయ్యద్ రసూల్, దారం గోవిందరెడ్డి, బొర్రా సురేష్ పాల్గొన్నారు.

కళాజాతా ప్రదర్శన


ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

చర్ల: తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలపై మంగళవారం చర్ల మండలంలో కళాజాతా బృందం ఆధ్వర్యంలో కళా ప్రదర్శనలిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కళా బృందం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై కళారూపాల ద్వారా ప్రజలకు వివరించారు. పార్టీ మండల అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఇందుల బుజ్జిబాబు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే పలిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమాలలో నాయకులు కారంపూడి సాల్మన్‌రాజు, ఆవుల పుల్లారావు, కోడిరెక్కల వెంకట్, ఇర్పా శ్రీను, పటేల్ వెంకటేశ్వరావు, రామారావు, సీతయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులానికి బెంచీల వితరణ


గురుకుల పాఠశాలకు సామగ్రి అందిస్తున్న కెమిలాయిడ్స్ మేనేజర్ సుబ్రహ్మణ్యం

అశ్వారావుపేటరూరల్: స్థానిక ప్రభుత్వ బీసీ బాలికల గురుకుల పాఠశాలకు మంగళవారం వితరణగా అందించారు. అశ్వారావుపేటలోని కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీ మేనేజర్ వి.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలకు రూ.లక్ష రూపాయాల విలువ చేసే 30 బెంచీలు, 60 కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ మేనేజర్ మాట్లాడుతూ.. సామాజిక సేవ, వితరణలో కెమిలాయిడ్స్ యజమాన్యం ముందుంటుందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ వి.నిరోష, వీకేడీవీఎస్ రాజు కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, కొఠారు చలపతి, సిబ్బంది రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో ‘ఉపాధి’ గ్రామసభలు

అశ్వారావుపేటరూరల్: మండలంలోని గుమ్మడవల్లి,నారాయణపురం, పేరాయిగూడెం, రామన్నగూడెం, తిరుమలకుంట గ్రామ పంచాయతీల్లో జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామసభలను నిర్వహించారు. ఈ గ్రామసభల్లో ఆయా పంచాయతీల్లో చేపట్టిన వివిధ పనులు, కూలీల వేతనాలు, నిధుల వ్యయంతోపాటు ఇతర అంశాలను గ్రామస్తులకు వివరించారు. ఈ గ్రామసభల్లో ప్రత్యేకాధికారులు, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఎంపీఓ సోయం ప్రసాద్, ఈజీఎస్ ఏపీఓ కె.రామచంద్రరావు, ఎస్ఆర్పీ కొమరయ్య, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలి

చండ్రుగొండ: తుఫాను వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఎస్‌కె.ఉమర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చండ్రుగొండలో ఈ మేరకు మంగళవారం జరిగిన ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో ఆ పార్టీ నాయకులు వరికూటి వెంకట్రావ్, కుంజా కృష్ణ, ఎస్.ఆదినారాయణ, రాజేష్, జరీన, రమేష్, భీముడు, బాలు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చర్ల: రెండు రోజుల క్రితం చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో కురిసిన అకాల వర్షం వల్ల కళ్లాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు కళ్లాల్లో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించి అక్కడి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గొంది యయ్యన్న తదితరులు పాల్గొన్నారు.


చర్ల: రైతులతో కలిసి సమావేశంలో మాట్లాడుతున్న ముసలి సతీష్

నేడు, రేపు శిక్షణా తరగతులు

ములకలపల్లి: తెలంగాణా రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మహమ్మద్ యూసఫ్ పిలుపునిచ్చారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ముసుగు రెడ్డితో కలసి మంగళవారం ఆయన ములకలపల్లిలో శిక్షణా తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాల్వంచలోని సీఆర్‌సీ భవన్‌లో నేడు, రేపు (4,5 తేదీల్లో) నిర్వహించే శిక్షణా కార్యక్రమానికి భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. వెంకట్ రెడ్డి, ఎండి.నజీరుద్దీన్, మోట రవి, రత్నారెడ్డి, కాసుల ప్రతాప్, బర్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కాంటాలు ప్రారంభం

చండ్రుగొండ: మండలంలోని మద్దుకూరు గ్రామంలో గుంపెన సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కాంటాలను వైస్‌చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పాఠశాలకు ఫ్యాన్లు వితరణ

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఫ్యాన్లు లేక ఇబ్బంది పడుతుండటంతో స్పందించిన 2003–04 పదో తరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం పాఠశాలలో రెండు సీలింగ్ ఫ్యాన్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. పాఠశాల హెచ్‌ఎం గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదు

మణుగూరురూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును విమర్శించే హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ అన్నారు. మణుగూరులో మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఉనికిని కాపాడుకునేందుకు తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి శివసైదులు, నాయకులు సుబ్బారెడ్డి, కూచిపూడి బాబు, పాలమూరి రాజు, గుడిపూడి కోటేశ్వరరావు, పాతూరి వెంకన్న, గాండ్ల సురేష్, కూరపాటి సౌజన్య, త్రిమూర్తి, యాకుబ్ అలీ, వెంకట్రావు, మహబూబ్ పాల్గొన్నారు.

పార్టీతో నర్సింహారావుకు సంబంధం లేదు

చర్ల: గతంలో బహుజన సమాజ్ పార్టీలో పని చేసి కొంత కాలంగా పార్టీకి, పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న నర్సింహారావు పార్టీకి ఎటువంటి సంబంధమూ లేదని ఆ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నర్సింహారావు విరాళాలు కోరితే ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్లు అంతా నిరాకరించాలని సూచించారు.

అర్హులందరికీ పథకాలు అందిస్తాం

బూర్గంపాడు: అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. తాళ్లగొమ్మూరులోని ఐటీసీ ఫంక్షన్‌హాల్ లో మంగళవారం ప్రజాపాలన విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరుగ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తాళ్లూరి చక్రవర్తి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మారం వెంకటేశ్వరరెడ్డి, బట్టా విజయ్‌గాంధీ, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,మహ్మద్‌ఖాన్, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, యారం పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పథకాలు అందించేందుకు లబ్ధిదారుల నుంచి వసూళ్లకు పాల్పడ్డారని, కానీ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందజేస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో దోసపాటి వారి కల్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య అధ్యక్షతన మంగళవారం ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తొలుత సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి నియోజకవర్గ కో ఆర్డినేటర్ గుత్తా అమిత్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయం, నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎన్నికల హామీల్లో ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, అశ్వాపురం పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు గాదె వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, షర్ఫియుద్దిన్, ఎస్‌కె.ఖదీర్, కమటం నరేష్, బట్టా సత్యనారాయణ, బచ్చు వెంకటరమణ, చంద్రకళ, 24 గ్రామ పంచాయతీల నాయకులు పాల్గొన్నారు.


సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే పాయం, అమిత్‌రెడ్డి

మణుగూరుటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రైతులకు రుణమాఫీతో పాటు 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి అనేక పథకాలు అమలు చేస్తోందని మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.17కోట్ల నిధులు మంజూరు చేయించి పట్టణంలో వివిధ ఏరియాల్లో డ్రైయిన్లు, రోడ్లు చేపట్టామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ యాదగిరి అధ్యక్షతన తెలంగాణ చౌరస్తా ఏరియాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణంలోని 15 స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ.2 కోట్ల చెక్కును సంఘ సభ్యులకు అందజేశారు. అనంతరం తెలంగాణ చౌరస్తా –అంబేద్కర్ చౌరస్తా వరకు కాలినడకన విద్యార్థులు, పుర ప్రజలు, నాయకులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈ సత్యనారాయణ, భాస్కర్, రాజశేఖర్‌రెడ్డి, మాధవి, మహిళా సంఘాల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్, శివ, నాయకులు పాల్గొన్నారు.

కృత్రిమ గర్భధారణతో మేలు జాతి దూడలు

బూర్గంపాడు: గేదెలు, ఆవులలో కృత్రిమ గర్భధారణతో మేలు జాతి దూడలు పొందవచ్చని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. ఇరవెండి గ్రామంలో పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృత్రిమ గర్భధారణలో కేవలం ఆడ దూడలను పొందే అవకాశాలున్నాయని తెలిపారు. పశుగాణాభివృద్ధికి ప్రభుత్వం పశువుల షెడ్లు, మేత పెంచుకునేందుకు చేయూతనందిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి బాలకృష్ణ, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ వనభోజనాలు


బహుమతులను అందజేస్తున్న డిపో మేనేజర్ తిరుపతి

భద్రాచలంటౌన్: భద్రాచలం ఆర్టీసీ డిపో పరిధిలోని ఉద్యోగులు, కార్మికులు కుటుంబ సమేతంగా కార్తీక మాస వన సమారాధన మహోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డిపో మేనేజర్ తిరుపతి మాట్లాడుతూ..ఆర్టీసీ ఉద్యోగులు అంత కలిసి కట్టుగా పనిచేసి సంస్థను ఉన్నత స్థాయిలో నిలపాలన్నారు. అనంతరం నిర్వహించిన ఆటలు, పాటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ గౌతమి, అల్లం నాగేశ్వరరావు, వీరవెంకన్న, యుగంధర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా గోపి

మణుగూరురూరల్: బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా గురిజాల గోపి నియమితులయ్యారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షుడు పామర్తి ప్రసాద్ హాజరై మాట్లాడారు. బీసీల సంక్షేమానికి, అభ్యున్నతికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం గురిజాల గోపికి ఆయన నియామకపత్రాన్ని అందజేశారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ సోమేశ్వర్‌గౌడ్, పుట్నాల సాంబయ్య, శ్రీనివాస్, సీహెచ్ చారి, సాంబయ్య పాల్గొన్నారు.

లక్కీడ్రా విజేతకు బహుమతి అందజేత

భద్రాచలంటౌన్: పట్టణంలోని బజాజ్ ఎలక్ట్రికల్‌లో దసరా, దీపావళి పండుగల సందర్భంగా ఎల్‌జీ కంపెనీ నిర్వహించిన ఇండియా కా సెలబ్రేషన్స్ లక్కీడ్రా నిర్వహించింది. పట్టణంలోని బజాజ్ ఎలక్ట్రికల్స్‌లో కె.శ్రీనివాసరావు టీవీని కొనుగోలు చేసిన క్రమంలో లక్కీడ్రాలో రూ.4 లక్షల విలువగల డ్రీమ్ హోంమ్ ప్యాకేజ్ గెలుచుకున్నాడు. ఈ ప్యాకేజీలో ఉన్న వస్తువులను విజేతకు ఎల్‌జీ బ్రాంచ్ మేనేజర్ కోల శ్రీధర్ మంగళవారం బహుమతులును అందజేశారు. కార్యక్రమంలో బాజాజ్ ఎలక్ట్రికల్స్ అధినేత పవన్ బజాజ్, సిరాజ్, సతీష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

అన్నపురెడ్డిపల్లి(చంద్రుగొండ): మండలకేంద్రం అన్నపురెడ్డిపల్లిలోని భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి ఆలయంలోని హుండీని మంగళవారం లెక్కించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు రూ.3,15,373 లక్షలు ఆలయాన్ని ఆదాయం వచ్చింది. దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ బేల్‌సింగ్ పర్యవేక్షణలో జరిగిన హుండీ లెక్కింపులో మేనేజర్ పీవీ రమణ, నాయకులు వనమా గాంధీ, దోసపాటి రాంబాబు, వెంకట్రావ్ పాల్గొన్నారు.

ఆశాలకు న్యాయం చేయాలి


అశ్వారావుపేటరూరల్: గుమ్మడవల్లి పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలు


ములకలపల్లి: వినతిపత్రం అందజేస్తున్న ఆశాలు

దమ్మపేట: ఆశా వర్కర్లకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చి, సమస్యల పరిష్కారంలో న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని దమ్మపేట, మందలపల్లి ప్రభుత్వ ఆసుపత్రుల ముందు ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించి, ప్రభుత్వ వైద్యులకు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆశా వర్కర్ల వేతనాలను రూ.18,000లకు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. నేటికీ అమలు చేయలేదని అన్నారు. ఆశాలకు కనీస వేతనంగా రూ.26,000లు ప్రకటించి, వారికి ఉద్యోగ, ఆరోగ్య భద్రతతో పాటుగా ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సౌకర్యాలను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు సునీత, రాధ, సంధ్య, రమణ, శారద, శ్రీలత, పద్మ, వరదరాణి తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: లెప్రసీ సర్వే పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు దుబ్బా ధనలక్ష్మి డిమాండ్ చేశారు. సంఘ మండల కన్వీనర్ నిమ్మల మధుతో కలిసి మంగళవారం స్థానిక మంగపేట పీహెచ్‌సీ ఎదుట ధర్నా నిర్వహించి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు లెప్రసీ, పల్స్ పోలియో కార్యక్రమాలకు సంబంధించి గతంలో రెండు పర్యాయాలు సర్వే చేసినా.. నేటికీ డబ్బులు చెల్లించలేదని అన్నారు. మళ్లీ లెప్రసీ సర్వే చేయాలంటూ ఒత్తిడి చేయడం సరికాదని అన్నారు. ఆశా వర్కర్ల సంఘ మండల కార్యదర్శి కీసరి జయ, అధ్యక్షురాలు నల్లి సుజాత, కొర్రి పద్మ, కుంజా కుమారి, కురం నాగలక్ష్మి, అన్నవరపు శైలజ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని గుమ్మడవల్లి, వినాయకపురం గ్రామాల్లోగల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎదుట మంగళవారం ఆశా కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలకు ఎన్నికల హామి ప్రకారం తక్షణమే రూ.18వేలకు వేతానాలు పెంచాలని, అలాగే లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యాధికారులకు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ బాధ్యులు భారతి, నాగమణి, తిరుపతమ్మ, వాణి, రాధ, దుర్గ, చిలకమ్మ, విజయ పాల్గొన్నారు.